క్లుప్తంగా

ఈవీఎంలపై అవగాహన సదస్సులు

ముప్పాళ్ళ: మండలంలోని అన్ని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 27వ తేదీ నుంచి ఈవీఎంలు, వీవీప్యాట్‌ల వాడకంపై ఓటర్లకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఎం.భవానిశంకర్ మంగళవారం తెలిపారు. సదస్సులు జరిగే కేంద్రంలో బీఎల్‌ఓలు, బూత్ లెవల్ ఏజెంట్లు అందుబాటులో ఉండాలన్నారు.

నకరికల్లు: మండలంలోని ఓటర్లకు ఈవీఎం మిషన్ పనితీరుపై ఈనెల 27వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు అవగాహనా సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కె.నగేష్ మంగళవారం తెలిపారు. గ్రామాల వారీగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈవీఎం మిషన్‌లో ఓటు ఎలా నమోదు చేయాలి, ఈవీఎం పనితీరు అవగాహన కల్పిస్తామన్నారు.

విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి



నకరికల్లు: విద్యుత్‌షాక్‌కు గురై యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని చీమలమర్రి గ్రామంలో మంగళవారం జరిగింది. ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఉన్నాయి. రాజుపాలెం మండలం ఇనిమెట్ల గ్రామానికి చెందిన లింగాల సురేష్ (35) ప్రైవేటు ఎలక్ట్రిషియన్‌గా కపని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. చీమలమర్రి గ్రామంలో ఎలక్ట్రికల్ పనిచేసేందుకు వెళ్లాడు. కాగా పనిచేసేందుకు పరంజా కట్టే క్రమంలో చేతిలో ఉన్న తడికర్ర 11కేవీ విద్యుత్‌తీగలను తాకడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని భార్య లింగాల రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఏ బాలకృష్ణ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు.

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



జామి: పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం, కందూరివారిపాలెం గ్రామానికి చెందిన వెంకట ముత్తయ్య(28) జామి మండలంలోని ఆర్‌బీపురంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పల్నాడు జిల్లాకు చెందిన ముత్తయ్య, కుటుంబసభ్యులు మండలంలోని ఆర్.బి.పురంలో ఉంటూ టార్పాలిన్లు అద్దెకు ఇస్తున్నారు. ముత్తయ్య అప్పుడప్పుడు మతిస్థిమితం లేనివాడిలా ప్రవర్తిస్తాడు. సోమవారం రాత్రి ఆర్‌బీపురంలో ఇదే విధంగా ప్రవర్తించడంతో కుటుంబసభ్యులు కుమరాం గ్రామంలో టార్పాలిన్లు భద్రపరిచేందుకు అద్దెకు తీసుకున్న షాపులో ముత్తయ్యను ఉంచారు. మంగళవారం కుటుంబ సభ్యులు చూసేసరికి ఇనుప రాడ్డుకు దుప్పటితో ఉరివేసుకుని కనిపించాడు. దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు ఎస్సై వీరబాబు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రేమ పెళ్లికి నిరసనగా పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన



సత్తెనపల్లి: ప్రేమ పెళ్లి ఇష్టం లేక యువతి తల్లిదండ్రులు ఆందోళనకు దిగిన ఘటన పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదుట మంగళవారం రాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని 14వ వార్డుకు చెందిన మన్నెం ఆనంద్ 9వ తరగతి వరకు విద్యనభ్యసించి అనిక్ సెలూన్ షాపులో పని చేస్తున్నాడు. 18వ వార్డుకు చెందిన పాలేటి పురంధేశ్వరి నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతోంది. వీరు గత మూడు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. మేజర్లు కావడంతో మంగళవారం దూళ్ళిపాళ్ల సమీపంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద వివాహం చేసుకుని రక్షణ కల్పించాలని పట్టణ పోలీసులను ఆశ్రయించారు. విషయం తెలియడంతో యువతి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఆందోళనకు దిగారు. పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు అప్రమత్త మయ్యారు.

వైభవంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు

అమరావతి: పంచారామ క్షేత్రాలలో ప్రథమారామ క్షేత్రమైన అమరావతి అమరేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం దత్తజయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని మేడివృక్షం వద్ద మంగిశెట్టి శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్‌ల నిర్వహణలో బ్రహ్మ కౌశిక చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. తొలుత దత్తాత్రేయుని విగ్రహానికి, పాదాలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి విశేష అలంకారం చేశారు. రుద్ర, లక్ష్మీగణపతి, చండీహోమం నిర్వహించిన అనంతరం మహా పూర్ణాహుతి నిర్వహించారు. హాజరైన భక్తులందరికీ తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెదకూరపాడు: మండలంలోని 75 త్యాళ్లూరు అయోధ్య స్వామి ఆశ్రమంలో మంగళవారం ఘనంగా శతజయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అయోధ్యస్వామికి దత్తాత్రేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

- కీడల ప్రోత్సాహానికే 'ఆడుదాం-ఆంధ్రా'
- జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్
- అంతటా ఆటల పండుగ ప్రారంభం



పట్టణంలో కబడ్డీ ఆడుతున్న కమిషనర్ కొలిమి షమ్మి

సత్తెనపల్లి: క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో భాగంగా పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని శరభయ్య గుప్తా హిందూ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో, ప్రగతి పాఠశాల క్రీడామైదానంలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువకులు క్రీడల్లో నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు నిర్వహిస్తుందన్నారు, గ్రామ/వార్డు సచివాలయాల స్థాయిలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు జిల్లా అంతటా మంగళవారం ప్రారంభమయ్యాయన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ఈ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని సూచించారు. పోటీలను ప్రారంభించిన సత్తెనపల్లి ఆర్డీవో బీఎల్ఎస్ రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి మాట్లాడుతూ జనవరి 9 వరకు సచివాలయ స్థాయిలో, మండల స్థాయిలో జనవరి 10 నుంచి 23 వరకు, నియోజకవర్గస్థాయిలో జనవరి 24 నుంచి 30 వరకు ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఆయా కార్యక్రమాలల్లో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ నాగుర్‌మీరాన్, రమావత్ కోటేశ్వరరావునాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, డాక్టర్ మక్కెన అచ్చయ్య, కౌన్సిలర్లు అచ్యుత శివప్రసాద్, ఆకుల రమేష్, అవ్వారు శ్రీనివాసరావు, కుకుట్ల లక్ష్మీ, వైఎస్సార్‌సీపీ నాయకుడు లోక మాధవ, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు తదితరులున్నారు.

క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు..

ప్రతిభ ఉండి సరైన ప్రోత్సాహం లేక ఎంతో మంది క్రీడల్లో ముందడుగు వేయలేకపోతున్నారని, వారిని ప్రోత్సహించి, క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలనే ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్రా పేరుతో ప్రభుత్వం క్రీడా పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని సత్తెనపల్లి ఎంపీపీ షేక్ ఎలవర్తి పాటి జైబూన్‌బీ అన్నారు. సత్తెనపల్లి మండలం కొమెరపూడిలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. జెడ్పీటీసీ సంకటి నాగేశ్వరమ్మ, వ్యవసాయ మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయ భాస్కర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి కె.సుధాకర్ రావు, ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ కొరివి అనిల్ కుమార్, ఆడుదాం ఆంధ్రా క్రీడల మండల చీఫ్ కోచ్ ఏ శ్రీరామ్‌రెడ్డిలు మాట్లాడారు. పండుగ వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించారు. అలాగే నందిగామలో సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆళ్ల జగ్గయ్య, తదితరులు మాట్లాడారు. ఫణిదంలో సర్పంచ్ వేమవరపు బుల్లిబాబు ప్రారంభించారు. మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, నోడల్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నకరికల్లులో ఆడుదాం ఆంధ్రా ప్రారంభం

నకరికల్లు: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ఆణిముత్యాలను వెలుగులోకి తెచ్చేందుకు ఆడుదాం ఆంధ్రా క్రీడలు దోహదపడతాయని మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి అన్నారు. మండలంలోని అన్ని సచివాలయాల్లోను అట్టహాసంగా ఆడుదాం ఆంధ్రా క్రీడలు మంగళవారం ప్రారంభమయ్యాయి. పీడీలు క్రీడల ప్రాముఖ్యతను, నియమ నిబంధనలను వివరించారు. మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి క్రీడా కోర్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో క్రీడలకు ప్రాధాన్యత పెరిగి రాష్ట్రానికి క్రీడా వైభవం వచ్చిందన్నారు. డ్వామా పీడీ బి.బాలునాయక్ మాట్లాడుతూ మండలంలోని 14 సచివాలయాల పరిధిలో 176 జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. అతిథులు కొద్దిసేపు క్రీడాకారులతో కలసి కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో పీడీ చింతా పుల్లయ్య, ఎంపీపీ మేచారపు అనురాధ, ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దూదేకుల హుస్సేన్‌బీ బాషా, పీఎంసీ చైర్మన్ ముప్పాళ్ల మస్తాన్‌వలి, సర్పంచ్ పరసా అంజమ్మ, హెచ్ఎం టి.నగేష్, ఆయా పాఠశాలల పీఈటీలు, సచివాలయ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మాదలలో ఆడుదాం ఆంధ్రా

మాదల(ముప్పాళ్ళ): మండలంలోని మాదల, ముప్పాళ్ళ గ్రామాలలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను మండల ప్రత్యేకాధికారి కె.కాంతారావు మంగళవారం ప్రారంభించారు. ముందుగా పోటీలలో పాల్గొనే క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలని చెప్పారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఎంపీడీవో పీ పుట్టారెడ్డి, ఎంఈఓ ఒంగోలు రాజు, ఉపసర్పంచ్ చిమటా శ్రీనివాసరావు, ముప్పాళ్ళ సర్పంచ్ సతీష్, వైఎస్సార్‌సీపీ నాయకులు రామలింగారెడ్డి, గోపాలరావు, పుల్లారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు బెల్లంకొండ మాబుసుబాని, లక్ష్మయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాజుపాలెంలో ఆడుదాం ఆంధ్రా క్రీడలు

రాజుపాలెం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రాతో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, ఎంపీపీ రాజేశ్వరిచంద్రమౌళి అన్నారు. మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడలు ప్రారంభించారు. క్రికెట్ ఆడి క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తితో ఆటలు ఆడాలన్నారు. కార్యక్రమంలో ఎండీడీఓ టి.శ్రీనివాసరావు, ఎంఈఓ మల్లిఖార్జునశర్మ, ఎమ్మార్వో నళిని, ఏఓ వెంకటనర్సయ్య, సోషల్‌మీడియా కన్వీనర్ ఎస్‌కే జానీ, రాజుపాలెం జెడ్పీ పాఠశాలలో సర్పంచ్ పులిబండ్ల అశోక్, జీడీసీఎంసీ డైరెక్టర్ పాలవాయి ఆదినారాయణ, గణపవరం సర్పంచ్ బొలమాల నాగమల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ గనుపల్లి బుల్లిబాబు, హెచ్ఎం సుగుణమణి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో ఆడుదాం ఆంధ్రా

అచ్చంపేట: ప్రతిభ ఉండి ఆదరణలేక గ్రామాలకే పరిమితమయ్యే క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని చేపట్టిందని పెదకూరపాడు నియోజకవర్గ స్పెషల్ అధికారి, జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూలు ఆవరణలో మంగళవారం క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. అచ్చంపేట సచివాలయ పరిధిలో కబడ్డీకి రెండు, క్రికెట్‌కు 4, వాలీబాల్ రెండు, ఖోఖో రెండు టీములు చొప్పున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జెడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య అధ్యక్షత వహించారు. రిఫరీగా జెడ్పీహైస్కూలు పీడీ ఆలపాటి సుజాత వ్యవహరించారు. జెడ్పీ హైస్కూలు హెచ్ఎం, ఎంపీపీ రజనీకృష్ణానాయక్, గ్రామ సర్పంచ్ కంభాల వీరబాబు, సొసైటీ అధ్యక్షులు రామిశెట్టి రంగయ్య, ఉప సర్పంచ్ షేక్ జాని, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి సాతర్ల శ్రీనివాసరావు, అచ్చంపేట పార్టీ కన్వీనర్ సమరం, మైనారిటీ నాయక్ షేక్ జాని, రైతు గోపి పాల్గొన్నారు.

క్రీడలతో యువతకు మానసిక ఉల్లాసం

బెల్లంకొండ: యువత విద్యతో పాటు అన్ని రంగాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని గ్రామాలలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా క్రీడల పోటీలను ప్రారంభించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి రోజులో భాగంగా వాలీబాల్ పోటీలను ఎంపీపీ ప్రారంభించారు. మాట్లాడుతూ క్రీడలతో యువతకు మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ బూదాటి మరియదాసు, అహ్మద్‌పాషా, భద్రయ్య, సర్పంచ్‌లు ప్రతాపరెడ్డి, నరసింహానాయక్, పంచాయతీ కార్యదర్శులు కటకం శ్రీనివాసరావు, గిరిరెడ్డి, పలువురు పీఈటీలు పాల్గొన్నారు.

ఉత్కంఠ భరితంగా ఆడుదాం ఆంధ్రా

- మండలంలోని 15 సచివాలయాల్లో ఆడుదాం ఆంధ్రా ప్రారంభం
- తొలిరోజు మూడు క్రీడలు ప్రారంభం
- 317 జట్లు రిజిస్ట్రేషన్, 3700 క్రీడాకారులు



ఆడుదాం ఆంధ్రా ఆటల్లో వాలీబాల్ సిద్ధమైన జట్టు

క్రోసూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా ఆటలు మండలంలోని 15 సచివాలయాల పరిధిలో మంగళవారం ప్రారంభమయ్యాయి. క్రోసూరు, ఊటుకూరు సచివాలయాల పరిధిలో ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ షేక్ జమీలాగఫూర్, ఎంపీడీవో బి.మహేష్ ఆటలు ప్రారంభించారు. ఎంపీడీవో మాట్లాడుతూ అన్ని సచివాలయాల నుంచి తొలిరోజు పురుషుల జట్లు ఆటలు ప్రారంభమయ్యాయన్నారు. మొత్తం 317 జట్లు రిజిస్ట్రేషన్ చేసుకోగా 3700 మంది ఆటగాళ్లు పాల్గొంటున్నారని అన్నారు. ఎంపీపీ కోటయ్య మాట్లాడుతూ స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా ఉందని ఇంకా ఆడాలి అనుకునే వారు పేర్లు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. జెడ్పీటీసీ షేక్ జమీలాగఫూర్ మాట్లాడుతూ గురువారం నుంచి మహిళా జట్ల ఆటలు ప్రారంభమవుతాయన్నారు. ఆటలు పట్టుదలగా ఆడి మండలానికి ప్రథమ బహుమతి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పద్మశ్రీ, సర్పంచ్ మల్లా చందమామ, వైఎస్సార్‌సీపీ నాయకులు కోటిరెడ్డి, అప్పిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గార్లపాటి దాసు, హనుమంతరావు యాదవ్ పాల్గొన్నారు.



మాదలలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభిస్తున్న మండల ప్రత్యేకాధికారి కాంతారావు



బెల్లంకొండలో క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ పద్మా వెంకటేశ్వరరెడ్డి, నాయకులు



పట్టణంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఆర్డీవో రాజకుమారి



కొమెరపూడిలో టాస్ వేస్తున్న కళ్ళం, పక్కన ఎంపీపీ జైబూన్‌బీ



కొమెరపూడిలో వాలీబాల్ ఆడుతున్న ప్రత్యేక అధికారి సుధాకర్, ఎంపీడీవో సత్యనారాయణ



నకరికల్లులో కబడ్డీ ఆడుతున్న మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, డ్వామా పీడీ బి.బాలూనాయక్



రాజుపాలెంలో క్రికెట్ ఆడుతున్న మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి

ఘనంగా రంగా వర్ధంతి



రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

అమరావతి: పేద బడుగు బలహీన వర్గాల వారికి చేయూతనందిస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా యువతకు ఆదర్శంగా నిలిచిన స్వర్గీయ వంగవీటి మోహనరంగా యువతకు ఆదర్శమని ఎమ్మెల్యే శంకరరావు అన్నారు. మంగళవారం స్థానిక పోస్టాఫీస్ సెంటర్‌లో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వంగవీటి చనిపోయినా నేటికి ఆయన ఆశయాలు బతికే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మంగిశెట్టి కోటేశ్వరరావు, భవిరిశెట్టి హనుమంతరావు, మంగిశెట్టి శ్రీనివాసరావు, విన్నకోట సాంబశివరావు, నిమ్మా విజయసాగరబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బడుగుల అభ్యున్నతికి పాటుపడిన నేత రంగా

పెదకూరపాడు: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన నేత వంగవీటి మోహన్‌రంగా అని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మండలంలోని బలుసుపాడు గ్రామంలో మంగళవారం రంగా వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల కోసం రంగా కృషి చేశారన్నారన్నారు. కార్యక్రమంలో యార్డు చైర్మన్ సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, కాపు నేత బచ్చు హనుమంతురావు, జెడ్పీటీసీ కంకణాల స్వర్ణకుమారి, మండల పార్టీ కన్వీనర్ షరీఫ్, మాగులూరి అనిల్‌కుమార్ కాపు నేతలు పాల్గొన్నారు.

అచ్చంపేటలో రంగా వర్ధంతి

అచ్చంపేట: దివంగత శాసనసభ్యులు వంగవీటి మోహనరంగా ఆదర్శప్రాయుడని, ఎందరో నిరుపేదలకు ఆశ్రయమిచ్చిన మహోన్నత వ్యక్తి అని జెడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జరిగిన వంగవీటి వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా పలువురు నేతలు రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య మాట్లాడుతూ రంగా అందరివాడన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ సీహెచ్ సాయిరెడ్డి, ఎంపీపీ రజనీకృష్ణానాయక్, సర్పంచ్ కంబాల వీరబాబు, అచ్చంపేట పార్టీ కన్వీనర్ షేక్ సమరం, సొసైటీ చైర్మన్ రామిశెట్టి రంగయ్య, ఉప సర్పంచ్ జానీ, బీసీసెల్ కార్యదర్శి సాతర్ల శ్రీనివాసరావు, మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రంగా ధైర్యాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

బెల్లంకొండ: కుల, మతాలకు అతీతంగా పేద వర్గాల కోసం పోరాటం చేసిన వంగవీటి మోహనరంగా ధైర్య సాహసాలను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ చెన్నపురెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం వంగవీటి రంగా 35వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని గంగిరెడ్డిపాలెం, వెంకటాయపాలెం, పాపాయపాలెం, బెల్లంకొండ, నందిరాజుపాలెం గ్రామాలలో భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఆయన విగ్రహాలకు పాలాభిషేకాలను చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మండల వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చింతారెడ్డి సాయిరెడ్డి, మర్రి ప్రసాదరెడ్డి, వైస్ ఎంపీపీ అహ్మద్ పాషా, గంగిరెడ్డిపాలెం సర్పంచ్ ఆసుల జగన్, భద్రయ్య, నరసింహానాయక్, మిల్లు వెంకటరెడ్డి, గండేపల్లి వేణు, సిరిపురం మేస్త్రీ, రామకోటీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో కొలువైన రంగా

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రంగా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి అంబటి, నాయకులు

సత్తెనపల్లి: నీతికి, నిజాయితీకి మారుపేరుగా ప్రజల హృదయాల్లో గూడు కట్టుకున్న నేత విజయవాడ మాజీ శాసనసభ్యుడు వంగవీటి మోహన్‌రంగా అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. వంగవీటి మోహన్‌రంగా 35వ వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రంగా చిత్రపటానికి, గార్లపాడు బస్‌స్టాప్ సెంటర్‌లో రంగా కాంస్య విగ్రహానికి, వడ్డవల్లి పోలేరమ్మ గుడి వద్ద రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గార్లపాడు బస్‌స్టాప్ సెంటర్‌లో పేదలకు అన్నసంతర్పణ నిర్వహించారు. 19వ వార్డు సుందరయ్య కాలనీకి చెందిన వికలాంగుడు నోముల పూర్ణచంద్రరావుకు ట్రైసైకిల్, 17వ వార్డుకు చెందిన నిరుపేద రాజవరపు సుబ్బారావుకు తోపుడు బండిని కలాం చేయుత కింద అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి మోహన్‌రంగా పేదల పక్షాన నిలిచి వారి సమస్యలు పరిష్కరించి ప్రజల మెప్పు పొందిన నాయకుడని కొనియాడారు. ఆయన మరణించి మూడున్నర దశాబ్దాలు అవుతున్నా నేటికీ మరిచిపోలేని వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయాడన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రంగాను ఎంతో ప్రోత్సహించారని, రంగా జీవించి ఉంటే తిరుగులేని నాయకుడిగా ఎదిగేవాడన్నారు. గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, మాట్లాడుతూ పేదల పెన్నిధి రంగా అని ఆయన సేవలు నిరుపమానమన్నారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు పక్కాల సూరిబాబు మాట్లాడుతూ రంగా మరణించి మూడున్నర దశాబ్దాలు గడిచినా ఆయన ఇంకా ప్రజల మనసుల్లో ఉన్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరరావునాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ మౌలాలి, మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, డాక్టర్ మక్కెన అచ్చయ్య, తాలూకా తెలగ సంఘం అధ్యక్షుడు ఆకుల శివయ్య, వాణిజ్య విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెలుగూరి శరత్‌బాబు, పల్నాడు జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, అవ్వారు శ్రీనివాసరావు, తుమ్మల వెంకటేశ్వరరావు, నందిగం ఆదాం, సీనియర్ కాపు సంఘం నాయకులు బగ్గి నరసింహారావు, వెంకటేశ్వర్లు, రమేష్, హనుమంతురావు, వెంకట్రావు, కళ్యాణ్, సదాశివరావు, తిరుపతిరావు, యానాది, నరసింహారావు, ప్రసాద్ బాబు, జగదీష్, వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల బాధ్యులు, తదితరులున్నారు.

ఆడుదాం ఆంధ్రాతో ఐకమత్యం



రాష్ట్ర స్థాయి హాకీ టీంకు ఎంపికైన విద్యార్థులతో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు: ఆడుదాం ఆంధ్రాతో ఐకమత్యం, స్నేహభావం పెంపొందుతాయని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. పెదకూరపాడులోని జెడ్పీ పాఠశాల ఆవరణలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడకారుల నైపుణ్యం వెలికి తీసేందుకు ఈ క్రీడలు ఉపయోగపడుతాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్రస్థాయి హాకీ జట్టుకు ఎంపికైన పెదకూరపాడు జెడ్పీ పాఠశాల విద్యార్థులు తబుసుమ్ ఆసిఫా, హారిక చిన్న ఆసిఫా, పెద్ద ఆసీఫాలకు మెడల్స్ అందించారు. వారిని నియోజకవర్గ స్థాయిలో ఆడుదాం ఆంధ్రా పోటీలకు బ్రాండ్ అంబసిడర్‌గా ఎంపికచేయడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, జెడ్పీటీసీ కంకణాల స్వర్ణకుమారి, మండల పార్టీ కన్వీనర్ షేక్ మస్తాన్, శివాజీ, అనిల్‌కుమార్, హనుమంతురావు, మండల ప్రత్యేకాధికారి ధనలక్ష్మీ, ఎంపీడీవో నరసింహారావు, ఆడుదాం ఆంధ్రా కో ఆర్డినేటర్ నాగరాజు, హెచ్ఎం రమణ పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రామ స్థాయి క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీర్చదిద్దడమే లక్ష్యం

అమరావతి: నైపుణ్యం ఉన్నా ప్రోత్సాహం లేకుండా గ్రామస్థాయిలో ఉన్న క్రీడాకారులకు ప్రోత్సాహం అందించి అంతర్జాతీయ స్థాయికి చేర్చడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్ ఆవరణలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దేశచరిత్రలోనే మైలురాయిగా నిలిచే విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ క్రీడా సంబరాలు 47 రోజుల పాటు జరుగుతాయన్నారు. సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో 27 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల హనుమంతరావు, క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కోట హరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, సర్పంచ్‌లు నాయుడు రాంబాబు, పి.రాజేశ్వరి, మాదాసు పావని, వైఎస్సార్‌సీపీ నాయకులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్సిడీపై శనగ విత్తనాలు పంపిణీ

అమరావతి: మిచాంగు తుపాను బాధిత రైతులకు మండలంలో 80 శాతం సబ్సిడీపై 867 క్వింటాళ్ల శనగ విత్తనాలు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిందని ఎంపీపీ మేకల హనుమంతరావు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ఎండ్రాయి ఆర్బీకేలో సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తుపాను బాధితులకు ఇంత తక్కువ సమయంలో సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేసిన ప్రభుత్వాన్ని గతంలో చూడలేదని తెలిపారు. బాధిత రైతులందరికీ ప్రభుత్వం నుంచి నష్టపరిహారం త్వరలోనే అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎండ్రాయి గ్రామ సర్పంచ్ మండల జేసీఎస్ కన్వీనర్ నాయుడు రాంబాబు, మండల ఎస్సీ నాయకుడు చిలకా సాంబయ్య మండల వ్యవసాయ అధికారి షేక్ అహ్మద్, పలువురు గ్రామ పెద్దలు, ఆర్‌బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి: శనగ పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులు చేపట్టాలని పల్నాడు జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ వి.శివకుమారి అన్నారు. సత్తెనపల్లి మండలం నందిగామ, సత్తెనపల్లిలో శనగ పంటను మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి మాట్లాడుతూ ప్రస్తుతం శనగ పంట ఆరోగ్యవంతంగానే ఉందన్నారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ఇన్‌చార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.శ్రీధర్‌రెడ్డి, నందిగామ వీఏఏ గోపీకృష్ణ, సత్తెనపల్లి అర్బన్ ఎంపీఈవో జీ చంద్రకళ, రైతులు పాల్గొన్నారు.

సీపీఐ వ్యవస్థాపక దినోత్సవం

క్రోసూరు: భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం, నిరంతరం శ్రమించిన సీపీఐ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన క్రోసూరులో సీపీఐ జెండాల ఆవిష్కరణలో పాల్గొని ప్రసంగించారు కోటేశ్వరరావు, మంత్రాలేసు, వెంకటేష్, నాని, గోపి, మేడ శంకర్, అంజిబాబు, శ్రీను, తిరుపతిరావు పాల్గొన్నారు

సత్తెనపల్లి: పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సీపీఐ సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి పి.యిర్మీయా పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు నరిశేటి వేణుగోపాల్ ప్రజాతంత్ర హక్కుల కోసం పోరాడే విధంగా సీపీఐ పార్టీ పని చేసిందన్నారు. సీపీఐ ప్రజానాట్యమండ్పుట నియోజకవర్గ సహాయ కార్యదర్శి లక్ష్మీచెన్నకేశవరావు, ఏఐటీయూసీ అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

30న పెన్షనర్లకు సత్కారం

సత్తెనపల్లి: జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని 75 సంవత్సరాలు నిండిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లను ఈ నెల 30న సత్కరించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అదనపు ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ మంగళవారం తెలిపారు. సత్కరించటం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు సూరిబాబు హాజరవుతారన్నారు.